ఎమ్మెల్సీ మహేశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు

ఎమ్మెల్సీగా నూతనంగా ఎన్నికైన మహేశ్‌గౌడ్‌ను శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న పీసీసీ మాజీ సంయుక్త కార్యదర్శి మల్లం రమేశ్, తదితర నాయకులు.

– బన్సీలాల్‌పేట్, జనవరి 19

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

మల్లిక(ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి19: ఇంటర్మీడియట్ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథ నంప్రకారం.. మాణికేశ్వరీనగర్‌కు చెందిన సురేశ్, భార్య జ్యోతి, కుమార్తె మల్లిక (17) తో కలిసి నివాసముంటున్నాడు. మల్లిక విద్యానగర్‌లోని ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. గురువారం రాత్రి అందరూ భోజనం చేసి ఇంట్లో పడుకున్నారు. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు లేచి చూసేసరికిమల్లిక కనిపించలేదు. దీంతో తండ్రి సురేశ్ బంధువులు, సన్నిహితులను వాకబు చేసినా ఫలితం లేదు. వెంటనే పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల హామీల అమలుకు కృషి

మోడల్‌కాలనీలో అధికారులతో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

- నియోజకవర్గ పర్యటనలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, జనవరి 19: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలిసి సనత్‌నగర్ డివిజన్ మోడల్‌కాలనీలోని పూజిత అపార్ట్‌మెంట్స్‌లో ఆయన పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అపార్ట్‌మెంట్ ముందున్న ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చేస్తూ, జీహెచ్ ఎంసీ స్థలాన్ని పార్కుగా తీర్చిదిద్దాలని స్థానికులు ఎమ్మెల్యే తలసానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు తన దృష్టికి అనేక సమస్యలను తీసుకువచ్చారని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈఎస్ఐ శ్మశాన వాటిక, కేఎల్ఎన్‌పార్కు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి రెడ్డి, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీరా రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఖైరతాబాద్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఈఈ ఇందిర, డీఈఈ మోహన్, జలమండలి జీఎం హరిశంకర్, హార్టికల్చర్ డీడీ శ్రీనివాస్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ అబ్దుల్ ఫహీం, శానిటేషన్ అధికారి రవి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతకు ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ నివాళి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 19: బీఆర్ఎస్ సీతాఫల్‌మండి డివిజన్ నాయకుడు శ్రీధర్ అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీధర్ భౌతికకాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో శ్రీధర్ 2001 నుంచి క్రియాశీలకంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆయన మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బోయిగూడలో జలమండలి అధికారుల పర్యటన

బోయిగూడలో స్థానికులతో మాట్లాడుతున్న జలమండలి డీజీఎం బ్రహ్మారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు

బన్సీలాల్‌పేట్, జనవరి 19 : న్యూబోయిగూడలోని జైనగర్ కాలనీలో కొద్దిరోజులుగా స్థానికులు తాగునీరు, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు ఆయా సమస్యలను ఇటీవల మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం జలమండలి డీజీఎం బ్రహ్మారెడ్డి జైనగర్ కాలనీ ఏరియాలో పర్యటించారు. నూతన పైపులైన్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే తలసాని నిధులను మంజూరు చేశారని, త్వరలో పనులను మొదలుపెడతామని స్థానికులకు వివరించారు. నిధులను విడుదల చేసిన ఎమ్మెల్యే తలసానికి జైనగర్ కాలనీ అధ్యక్షుడు నర్సింహ, బస్తీవాసులుకృతజ్ఞతలు తెలిపారు.

డైరీ ఆవిష్కరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 19: ఏజే ఓవర్సీస్ కన్సల్టెంట్స్ నూతన సంవత్సర డైరీని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏజే ఓవర్సీస్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



శ్యాంసుందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 19: బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన శ్యాంసుందర్‌గౌడ్‌ను శుక్రవారం పలువురు బీజేపీ నాయకులు సన్మానించారు. శ్యాంసుందర్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సారంగపాణి, రాజశేఖర్, నాగేశ్, హరి, వినయ్, రామువర్మ, శంకర్‌రావు పాల్గొన్నారు.

ఓయూ ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్‌గా ప్రొఫెసర్ సయీదా

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 19: ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా ప్రొఫెసర్ సయీదా తలత్ సుల్తానా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు డీన్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ మురళీకృష్ణ పదవీ విరమణ చేయడంతో సయీదాను నియమించారు. ఈ సందర్భంగా ఆమెను వివిధ విభాగాల హెడ్‌లు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్లు అభినందించారు.

ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ సయీదా తలత్ సుల్తానాను సన్మానిస్తున్న అధ్యాపకులు

రామాలయంలో హనుమాన్ చాలీసా వ్రతం

కంటోన్మెంట్, జనవరి 19 : అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని పురస్కరించుకుని బోయిన్‌పల్లి కంసారి బజార్‌లో గల పురాతన రామ మందిరంలో నిత్యం హనుమాన్ చాలీసా వ్రతాన్ని ఆచరిస్తూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని సీతారామచంద్రులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జంపనకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. 22న అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం, రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను ప్రజలు తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాముగౌడ్, చైర్మన్ శ్రీనివాస్, సెక్రటరీ నాగరాజు, సభ్యులు బలరాం, మధు, సంతోష్‌శర్మ,పాల్గొన్నారు.



కంసారిబజార్‌లోని రామమందిరంలో హనుమాన్ చాలీసా వ్రత పూజలో పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

స్వామి వివేకానంద సేవా పురస్కారం ప్రదానం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 19: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా విద్యార్థులను సమాజ సేవలో భాగస్వాములను చేస్తున్న డాక్టర్ చిన్నాల వెంకటేశ్వర్లుకు స్వామి వివేకానంద సేవా పురస్కారం లభించింది. నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఈ పురస్కారాలను అందజేస్తున్నారు. ఈ ఏడాదికిగాను తెలంగాణ సారస్వత పరిషత్‌లో శుక్రవారం పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్, మాజీ మంత్రి, సినీనటుడు బాబుమోహన్, ఫౌండేషన్ అధ్యక్షుడు హేమంత్ పాల్గొని వెంకటేశ్వర్లుకు పురస్కారం అందజేశారు. వెంకటేశ్వర్లు ప్రస్తుతం నిజాం కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకుడిగా పనిచేస్తూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, బీసీ సెల్ కోఆర్డినేటర్, ఇగ్నో స్టడీ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వెంకటేశ్వర్లును

స్వామి వివేకానంద సేవా పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, ప్రొఫెసర్ రమణానాయక్, ప్రొఫెసర్ ఖలీం, డాక్టర్ సీహెచ్ పరంధాములు, డాక్టర్ మార్కండేయ, గిరి అభినందించారు.

కాలనీలో సమస్యలను పరిష్కరిస్తా...

సంచారపురి కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జే. మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్, జనవరి 19 : ఒకటో వార్డులో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం ఒకటో వార్డు సంచారపురి కాలనీలో ఆయన పర్యటించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో కాలనీలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపడుతానని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేసేందుకు బోర్డు సీఈఓతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఆయన వెంట భూపాల్‌రెడ్డి, శర్మ, అబ్రహం, స్వరూప్, శ్రీధర్ ఉన్నారు.

రైల్వేస్టేషన్లలో భద్రతపై ప్రయాణికులకు అవగాహన

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు కరపత్రాలు, ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న షీ టీమ్, ఆపరేషన్ స్మైల్ ప్రతినిధులు, రైల్వే పోలీసులు

మారేడ్‌పల్లి, జనవరి 19: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం రైల్వే ఎస్ఐలు రమేశ్, మజీద్ ఆధ్వర్యంలో షీ టీమ్, ఏహెచ్‌టీయూ, ఆపరేషన్ స్మైల్ ప్రతినిధులు ప్రయాణికులకు వివిధ భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. రైళ్లలో, రైల్వేస్టేషన్లలో ప్రయాణికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా లైంగిక వేధింపులు, దోపిడీలు, ఈవ్‌టీజింగ్, బాల్యవివాహాలు, సైబర్ స్టాకింగ్, సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలు తదితర అంశాలపై షీ టీమ్, ఆపరేషన్ స్మైల్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఆపద సమయంలో డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, రైల్వే హెల్ప్‌లైన్ 112,115,139, సైబర్ క్రైమ్స్‌పై 1930 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు.

పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 19: పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన ఆవిష్కరించారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉమర్‌ఖాన్, బాబు, సోమయ్య, యాదగిరి, లతీఫ్, నాగరాజు, రాములు, లక్ష్మణ్, రశీద్, ఖదీర్, హనుమంతు, వెంకటేశ్, మహేశ్, శంకరయ్య, రామస్వామి, అంజి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

బాలుడు ఆత్మహత్య

రాహుల్(ఫైల్)

అడ్డగుట్ట, జనవరి 19 : తల్లిదండ్రుల మధ్య గొడవ కారణంతో మనస్తానికి గురైన ఓ కొడుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.... తుకారాంగేట్ ఎమ్‌సీహెచ్ క్వార్టర్స్‌కు చెందిన లీలావతి, మురళీ దంపతులు.వీరికి ఒక కొడుకు రాహుల్ (15), కుమార్తె దుర్గాభవాని(14)లు ఉన్నారు. రాహుల్ రైల్వే మిక్స్‌డ్ హై స్కూల్‌లో చదువుకుంటున్నాడు. అయితే రాహుల్ తండ్రి మురళి మద్యానికి బానిసై భార్యతో తరచూ గొడవపడేవాడు. వాటి వల్ల పిల్లలు ఇబ్బందులకు గురయ్యేవారు. అందులోభాగంగానే ఈనెల 18న కూడా భార్యభర్తలిద్దరూ గొడవపడ్డారు. ఈ క్రమలో మనస్తాపానికి గురైన రాహుల్ గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతసమయానికి తల్లి వచ్చి తలుపుతట్టగా లోపలి నుంచి గడియపెట్టి ఉంది. అనుమానం వచ్చిన తల్లి చుట్టుపక్కల వారి సహాయంతో తలుపులు తీయగా అప్పటికే రాహుల్ ఉరేసుకొని కపించాడు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

డిజిటల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన అవసరం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 19: ప్రతి అధ్యాపకుడికి డిజిటల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన అవసరమని ఉస్మానియా యూనివర్సిటీ యూజీసీ డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం అన్నారు. ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు డిజిటల్, ఆన్‌లైన్ పాఠాలు బోధించాలని సూచించారు.ఉస్మానియా యూనివర్సిటీలోని ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసర్చ్ సెంటర్ (ఈఎంఆర్‌సీ)లో 'డిజిటల్ ఎడ్యుకేషన్ అండ్ మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ (మూక్స్)'పై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమాన్ని పీజీఆర్ఆర్‌సీడీఈ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లేశం హాజరై మాట్లాడారు. డిజిటలైజేషన్ వల్ల టీచర్ల ఉద్యోగానికి ఎలాంటి ప్రమా దం లేదని, డిజిటలైజేషన్ యుగానికి అనుగుణంగా మారలేని ఉపాధ్యాయులకు మాత్రం ప్రమాదం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మెరుగైన బోధనకు సాంకేతికత శక్తి అవసరమని ఆయన ఉద్బోధించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ మల్లేశం

ఈఎంఆర్‌సీ డైరెక్టర్ పి. రఘుపతి మాట్లాడుతూ విద్యార్థులకు అందించే పాఠ్యాంశాలను డిజిటలైజ్ చేసేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని చెప్పారు. విద్యార్థులు, అధ్యాపకులకు మధ్య ఈఎంఆర్‌సీ అనుసంధానంగా ఉంటుందని పేర్కొన్నారు. డిజిటల్ విద్య గురించి అధ్యాపకులకు అవగాహన కల్పించేందుకే ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. వివిధ కళాశాలలకు చెందిన 220 మంది అధ్యాపకులు వర్క్‌షాప్‌నకు హాజరయ్యారని చెప్పారు. మాక్ కోర్సుల రూపకల్పన కోసం అధ్యాపకులు కంటెంట్ అందజేస్తే తాము డిజిటల్ పాఠాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు, ప్రొఫెసర్ వై. నర్సింహులు, ప్రొఫెసర్ మృణాళిని, డాక్టర్ మసూద్, ప్రొఫెసర్ విజయరామరాజు, ప్రొఫెసర్ ప్యాట్రిక్ ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

అన్నయ్యను చూసేందుకు వచ్చి.. ఎటుపోవాలో తెలియక..

- బాలుడిని చేరదీసిన రైల్వే పోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో సీడబ్ల్యూసీ ప్రతినిధులకు బాలుడిని అప్పగిస్తున్న రైల్వే పోలీసులు

మారేడ్‌పల్లి,జనవరి 19: హాస్టల్‌లో ఉంటున్న తన అన్నయ్యను చూడటానికి నగరానికి వచ్చి రైల్వేస్టేషన్‌లో తచ్చాడుతున్న బాలుడిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు చేరదీసి సీడబ్ల్యూసీ ప్రతినిధులకు అప్పగించారు. రైల్వే ఎస్ఐ మజీద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా నారాయణరావుపేట, యనమల వారి వీధికి చెందిన బాలుడు షేక్ మహ్మద్ రసూల్(13) హైదరాబాద్‌లో హాస్టల్‌లో ఉంటున్న తన సోదరుడిని చూడటానికి రైలు ఎక్కి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. రైల్వేస్టేషన్‌లో ఎటుపోవాలో తెలియని బాలుడిని గమనించిన ప్రయాణికుడు బాలరాజు అతడిని రైల్వే పోలీసులకు అప్పగించాడు. రైల్వేపోలీసులు బాలుడి కుటుంబసభ్యుల వివరాలు తెలుసుకుని వారికి సమాచారం అందించారు. అంతేకాకుండా రసూల్‌ను సీడబ్ల్యూసీ ప్రతినిధులకు అప్పగించగా.. వారు సైదాబాద్ బాలుర వసతి గృహంలో ఆశ్రయం కల్పించారు.

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అబిడ్స్, జనవరి 19 : విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి. శంకర్‌రాజు అన్నారు. అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ గర్ల్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. కమిషనర్ ఆదేశాల మేరకు కాలేజీ విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని తెలిపారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలు, సలహాలు పాటిస్తూ సేఫ్టీగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలన్నారు.

అవగాహన కల్పిస్తున్న బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు

వాహనాల రద్దీకి అనుగుణంగా డ్రైవింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో సెయింట్ జార్జ్ గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరోల్‌పాల్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తాంజనేయ స్వామి ఆలయంలో 22న పూజలు

లాల్‌బజార్‌లోని భక్తాంజనేయస్వామి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగా రవీందర్ గుప్తా

బొల్లారం,జనవరి 19: కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్‌బజార్‌లోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 22న నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల ఏర్పాట్లను శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగా రవీందర్ గుప్తా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట రాజు, వినోద్, శర్మ తదితరులు ఉన్నారు.

వాసురావుకు రాజస్వర సార్వభౌమ అవార్డు

వాసురావుకు పురస్కారాన్ని అందజేస్తున్న పి.మధుసూదన్‌రావు

ముషీరాబాద్, జనవరి 19: చంద్ర తేజాలయ మ్యూజికల్, సీల్‌వెల్ కార్పొరేషన్ అకాడమీల ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సినీ సంగీత దర్శకుడు సాలూరి వాసురావుకు దర్శక రాజస్వర సార్వభౌమ అవార్డు ప్రదానం చేశారు. దూరదర్శన్ మాజీ డైరెక్టర్ పి.మధుసూదన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని వాసురావుకు పురస్కారాన్ని అందజేశారు. చంద్రతేజాలయ మ్యూజికల్ అకాడమీ అధ్యక్షుడు చంద్రతేజ, విశ్రాంత జడ్జి మధుసూదన్,లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, మహ్మద్ రఫీ, పాల్గొన్నారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE XI th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT SECUNDERABAD

O.S.No.: 6 of 2024

Between:

V Kanaka Durga & others ...Plaintiffs

Verses

The Tehsildhar and another ...Defendants

To

All Concerned

Notice hereby to the general public that my clients **1.** V Kanaka Durga, W/o Vannemareddy Satyanarayana, Age: 67, Occ: House Wife, R/o: Plot.11, Defence Enclave, Opp: Sai Baba Temple, Sikh Village, Secunderabad- 500 009, **2.** Ganta Soujanya @ V Soujanya, W/o Ganta Suresh Kumar, Aged 44 yrs, Occ: House Wife, R/o. Plot.11, Defence Enclave, Near Gayatri Gardens, Sikh Village, Secunderabad. 500 009, **3.** Vannemareddy Nirmal Kumar, S/o Vannemareddy Satyanarayana, Age: 42, Occ: Private Employee, R/o: Plot.11, Defence Enclave, Opp: Sai Baba Temple, Sikh Village, Secunderabad- 500 009., case vide O.S No. 6 of 2024, on the file of Hon'ble XIth Junior civil judge, City Civil Court at Secunderabad, seeking declaration of legal heir, that my client has to be declare Legal Heir of Sri. Late VANNEMAREDDY SATYANARAYANA on this aspect if any person or persons have any rights, objections or claims against said issue are hereby appear personally or through pleader/advocate with all documentary proofs before the Hon'ble court on 05.02.2024 at 10.30 am, if in case no any objections are received the case will be decided as per law.

// By Order of the Court //

Sd/- **DE. GANESH**

V.DEEPTHI GOUD

Advocates

O/A: H.No.12, Near JBS. Picket, Secunderabad. Cell No. 9866243047